06ATP27_06ATP27.qxd 14-05-2026 PM 10:52 Page 1



## ప్రభుత్వాసుపత్రి ఉద్యోగి ఇంట్లో విరబూసిన మే పుష్పాలు

- ఎర్రని బంతిలా అందరినీ ఆకట్టుకున్న పుష్పాలు

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త



ఆసుపత్రి ఉద్యోగి సంజీవకుమార్ ఇంట్లో విరబూసిన మే పుష్పాలు

ఉరవకొండ పట్టణంలోని మాస్టర్ సీవీవీ నగర్‌లో నివాసముండే స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో ఎంఎన్‌వోగా విధులు నిర్వహిస్తున్న సంజీవకుమార్ ఇంట్లో అరుదైన మే పుష్పాలు విరబూసాయి. తెల్లవారుజామున రెండు పుష్పాలు విరబూయగా అవి చూడటానికి ఎర్రటి బంతిలా అందరినీ ఆకట్టుకొంటున్నాయి. ఏడాదికి ఒకసారి మాత్రమే విరబూసే మే పుష్పం పక్షం రోజులపాటు వాడిపోకుండా ఉంటుంది. ఇది లిల్లీ జాతికి చెందిన దుంప రకం మొక్క అని నేలలో పాతితే అది చనిపోవడం అంటూ ఉండదని పరిశీలకులు చెబుతారు. ఎండలు విపరీతంగా ఉండే ఏప్రిల్, మే నెలల్లో ఈ మొక్క పూస్తుంది కాబట్టి వీటిని మే పుష్పాలని పిలుస్తారని సమాచారం.

## మంత్రి నారా లోకేష్ కార్యక్రమానికి మల్లేనిపల్లి నుంచి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు



మంత్రి నారా లోకేష్ కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన పార్టీ కార్యకర్తలు

ధర్మవరం రూరల్ మే 14 ప్రభాతవార్త

ధర్మవరం మండలం మల్లేనిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బత్తలపల్లికి తరలి వెళ్లారు. గ్రామ టీడీపీ నాయకుడు చంద్ర ఆధ్వర్యంలో కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీగా బయలుదేరారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలు, నినాదాలతో గ్రామంలో రాజకీయ ఉత్సాహ వాతావరణం నెలకొంది. యువత, మహిళలు సహా పలువురు నాయకులు కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రత్యేక వాహనాలలో బత్తలపల్లికి చేరుకున్నారు. మంత్రి నారా లోకేష్ ప్రసంగాన్ని వినేందుకు కార్యకర్తలు ఆసక్తి చూపగా, పార్టీ బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు చర్చించినట్లు సమాచారం. చంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమానికి మల్లేనిపల్లి గ్రామం నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

## జీరో నాలెడ్జ్ తో మాజీమంత్రి ఉషశ్రీ

- మంత్రిపై ఆరోపణలు చేస్తే సహించం - మేము కూడా మీ చిట్టాలు బయటకు తీస్తాం.. తెదేపా నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రైతు హరికృష్ణ

సోమందేపల్లి, మే14 ప్రభాతవార్త

మండలంలోని నల్లగొండ రాని పల్లి రైతులపై ఆరోపణలు చేసేటప్పుడు పూర్తి వాస్తవాలతో రికార్డులను తెలుసుకొని మాట్లాడితే సబబు అలాకాకుండా వారి నాయకులు చెప్పిన మాటలు మాత్రమే విని నిజ నిజాలు తెలుసుకోకుండా రైతులపై ఆరోపణలు చేయడం చూస్తుంటే జీరో నాలెడ్జ మాజీ మంత్రి ఉషశ్రీ అని రైతులు ,తెదేపా నాయకులు పేర్కొన్నారు, తెదేపా పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి రైతు హరికృష్ణ, నాయకులు మాట్లాడుతూ భూములపై కనీసం అవగాహన లేకుండా మంత్రిపై నాయకులపై రైతులపై విమర్శలు చేయడం సహించబోమని మండల టిడిపి నాయకులు మాజీ మంత్రి ఉషశ్రీ ని ఘాటుగా హెచ్చరించారు. గురువారం మండలంలోని నల్లగొండరాయునిప ల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రైతు హరికృష్ణ ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడంటూ మండల వైసిపి నాయకులతో ఆమె బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో అర్జీ సమర్పించారు. దీనిపై గురువారం మండల కేంద్రంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా నాయకులు

చేశారు. రైతు హరికృష్ణ మాట్లాడుతూ గ్రామంలో 746 సర్వే నెంబర్లు ఎకరా 80 సెంట్లు 1984 నుండి సాగు లో ఉన్నామని 2011లో అధికారులు మా పేరు మీద డి పట్టా మంజూరు చేశారన్నారు. అందుకు సంబంధించిన సబ్ డివిజన్ స్కెచ్, వన్ బీ , పాస్ బుక్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే ఇదే గ్రామానికి చెందిన 192 సర్వే నంబర్ వాటర్ ప్లాంట్ సమస్యను రాజకీయంతో ముడిపెట్టి లేనిపోని తనపై సమస్యలు సృష్టించడం జరుగుతుందన్నారు. 40 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటున్నా భూమిని తామే కబ్జా చేశామని అవగాహన లేని లోకల్ వైసిపి నాయకుల మాటలు నమ్మి ఉషశ్రీ తహసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి అధికారులకు అర్జీ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు. ఉప్పర కార్పొరేషన్ ఛైర్మెన్ రంగేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలోనీ వైసీపీ పార్టీ ఒక నీచమైన రాజకీయానికి శ్రీకారం చుట్టారన్నారు. గత నెల రోజులుగా ఉషా శ్రీ చరణ్ లేనిపోని అబద్ధాలు చెప్పుకోవడం, మంత్రిపై అబండాలు వేయడం, వ్యక్తిగత దూషణలకు దిగడం గమనిస్తున్నామన్నారు. హరికృష్ణ చట్టప్రకారం మ్యుటేషన్ చేసుకున్నాడు. పాస్‌బుక్ తెచ్చుకున్నాడు. ఈరోజు వరకు అనుభవంలో ఉన్నాడు. గత 5 రోజులు క్రిందట పొలాన్ని చదును చేసుకుంటుంటే, వైఎస్సార్ పార్టీ గల్లి నాయకులు నీకు ఎలాంటి సమాచారం ఇచ్చారో మాకు తెలియదు కానీ, రికార్డులను పరిశీలించాలికదా. ఏమి తెలియకుండానే కబ్జా చేశారని ఆరోపించడం జీరో నాలెడ్జ్ మాజీ ఉషశ్రీ అని అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. మండల కన్వీనర్ వెంకటేశులు మాట్లాడుతూ 5 సంవత్సరాలు కళ్యాణదుర్గం లో మీరు చేసినటువంటి సంస్కృతి అందరికీ తెలుసు. ఎందుకంటే భూకబ్జాలు ఎక్కడ చేసావు, ఇసుక కబ్జాలు ఎక్కడ చేసావో అన్నీ కూడా నీకే తెలుసు. ఏమీ పని పాట లేకపోతే మీ వాళ్ళ ఇల్లకి వచ్చి విందు భోజనాలు చేసుకొని పొండి, అంతే కానీ మండలంలో లేనిపోని సమస్యలు సృష్టించి చిచ్చులు పెట్టొద్దని హితువు పలికారు. హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ లేనిపోని నిందలు కూటమి ప్రభుత్వం మీద వేయకు. భవిష్యత్తులో మంత్రిపై మా నాయకుల పై లేనిపోని ఆరోపణ చేస్తే చూస్తూ సహించమని, నీ చీప్ పాలిటిక్స్ మా మండలంలో నడపొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడ్ క్రిష్టప్ప,పట్టణ అధ్యక్షులు వడ్డే సురేష్, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రమణ, జనసేన నాగరాజు, శ్రీనివాసులు, రాము,రామకృష్ణ, మురళి , గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న హుండీ ఆదాయం రూ.28.13 లక్షలు



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న అధికారులు

గుంతకల్లు, మే 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి 45 రోజుల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించగా 28.13 లక్షలు వచ్చింది. వెండి 400 గ్రాములు, అన్నదాన హుండీ ద్వారా 50 వేలు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహక అధికారి మేడేపల్లి విజయరాజు, అనువంశక ధర్మకర్త సుగుణమ్మ, సమూహ దేవాలయాల కార్యనిర్వాహక అధికారి మఠం మల్లికార్జున, సహాయ కార్యనిర్వహణ అధికారి వెంకటేశ్వర్లు, ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు, సూపరింటెండెంట్ వెంకటేషులు, రామ్మోహన్, ఆలయ సిబ్బంది, పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మందుల విక్రయాలు అనేక అనర్థాలు

-నిరసనగా ఈ నెల 20న సమ్మె

-గోరంట్లలో నిరసన తెలిపిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నేతలు



నిరసన తెలుపుతున్న దృశ్యం

గోరంట్ల, మే 14 ప్రభాతవార్త

ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలను నివారించడం తో పాటు పలు కీలక డిమాండ్ల సాధన కోసం అఖిల భారత కెమిస్ట్‌ల సమాఖ్య (ఏఐసిడి) పిలుపుమేరకు ఈ నెల 20వతేదీ బుధవారం చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు గోరంట్ల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు, శ్రీసత్యసాయి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ గోరంట్ల మండల శాఖ వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈ నెల 20వతేదీన జిల్లా వ్యాప్తంగా మందుల దుకాణాలు మూసివేసి సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌లో ఎలాంటి నియంత్రణ లేకుండా జరుగుతున్న మందుల అమ్మకాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలన్నారు.

**కార్పొరేట్ డిస్కౌంట్లకు కళ్లెం వేయాలి :** కార్పొరేట్ సంస్థలు మందుల కొనుగోలుపై ఇస్తున్న అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విధానాల వల్ల ఎన్నో ఏళ్లుగా నమ్ముకున్న వృత్తిలో చిన్నపాటి మందుల వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నామని వారు వాపోయారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న నకిలీ మందుల అమ్మకాలను పూర్తిగా నివారించాలన్నారు. ఇందులో భాగంగా తీసుకువచ్చిన జిఎస్ఆర్ 220 (తేదీ 26-3-2020) నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఒక్కరోజు సమ్మె కారణంగా అత్యవసర మందుల కోసం రోగులకు, ప్రజలకు కలగబోయే అసౌకర్యానికి తాము చింతిస్తున్నామని, తమ న్యాయమైన పోరాటాన్ని అర్థం చేసుకుని ప్రజలు సహకరించాలని వారు కోరారు. ముందుస్తుగా మందులను కొనుగోలు చేసి పెట్టుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిఎం సురేష్, శివ, రామకృష్ణ, వెంకటేష్, నంజుండ, సునీల్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు మట్కా బీటర్ల అరెస్ట్ - రూ.25 వేలు స్వాధీనం

గుత్తి, మే 14 ప్రభాతవార్త




మట్కా బీటర్లను అరెస్ట్ చేసిన దృశ్యం

గుత్తి పట్టణంలోని అమృత టాకీస్ వెనకాల ఉన్న ఎస్‌సి కాలనీలో విస్తృతంగా దాడులు నిర్వహించి మట్కా బీటర్లను అరెస్ట్ చేసినట్లు అర్బన్ సిఐ రామా రావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. పురుషోత్తం, మస్తానమ్మ, సునీత, నాగేశ్వరి, చౌడమ్మలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 25 వేల రూపాయల నగదుతో పాటు మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వివరించారు. ఈ దాడుల్లో ఎస్‌ఐ సురేష్‌బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు నుండి పడి ప్రయాణికుడు మృతి

గుత్తి, మే 14 ప్రభాతవార్త



రైలు నుండి పడి ప్రయాణికుడు మరణించిన దృశ్యం

గుత్తి రైల్వే జిఆర్‌పి పరిధిలో అర్ధరాత్రి సమయంలో రైలులో ప్రయాణిస్తున్న సునీల్ (39) అనే ప్రయాణికుడు ప్రమాదవశాత్తు రైలు నుండి కింద పడి మృతి చెందాడు. రేణిగుంట నుండి సోలాపూర్ వెళ్లే రైలు(12164)లో ప్రయాణిస్తున్న అతడు ప్రమాదవశాత్తు వేములపాడు - రాయలచెరువు మధ్య రైలు నుండి కిందపడి అక్కడికక్కడేమరణించాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు.

## బాలుడి అపహరణకు విఫలయత్నం

గుత్తి, మే 14 ప్రభాతవార్త



నిందితున్ని చెట్టుకు కట్టేసిన దృశ్యం

మండలంలోని మార్నేపల్లి గ్రామానికి చెంది న నారాయణ స్వామి కుమారు డు 2 సంవత్స రాల హేమతేజ అనే బాలున్ని గురువారం గుర్తు తెలియని వ్యక్తి అపహరించే దుకు విఫ లయత్నం చేశాడు. గమనించిన గ్రామస్తులు అతడిని చెట్టుకు కట్టిపడేసి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సంఘటన సంచలనం సృష్టించడంతో అర్బన్ సిఐ రామారావు అతన్ని విచారణ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సదరు వ్యక్తికి మతిస్థిమితం లేదని తేలిందన్నారు. అతడిపేరు సుశాంత్ అని మాత్రమే చెబుతున్నాడని, టెక్నికల్ విచారణలోసైతం అతడిపై ఎలాంటి కేసులునమోదు కాలేదని తేలిందన్నారు. మతిస్థిమితం లేకనే అతడు ఇలా ప్రవర్తించాడని సిఐ వివరించారు.

## ఎరడికేర గ్రామంలో ఒకనేల ఒక గ్రామమం కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసిల్దార్ సుమతి

బ్రహ్మ సముద్రం మే 14 ప్రభాతవార్త

మండలపరిధిలోని ఏరడికేర గ్రామమునందు తహసిల్దార్‌సుమతి ఆధ్వర్యములో ఒకనెల ఒకగ్రామంకార్యక్రమం నిర్వహించబడింది ఇందులో బ్నాగగా గ్రామంలోని భూసమస్యలను పారస్కారంలోభాగంగా రైతులతో సంప్రదించి పలు భూసమస్యలను రెవిన్యూఅధికారులు రైతులతోచర్చించి పరిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా తహశీల్ దార్ సుమతి మాటలాడుతూ రైతులు ప్రతిచిన్నవిషయం స్నైతకోర్టుచ్లుట్టూ తిరిగి సమ్నయ మరియు డబ్బునువృతా చేసుకొనక పరస్పరం అనుకూలంగా తమసమస్యలను ప్వరిష్కరించుకోవాలని తెలియ చేసారు అదేవిదంగా మీయొక్క సమస్యలను మా యొక్క దృష్టికి తెచ్చినచో సాధ్యం అయినంతవరకు పరిష్కారం చేయగలమని తెలియ చేసారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సుమతి. ఆర్ఐ నాగిరెడ్డి. వీఆర్వో ఇంద్రజ. సర్వేయర్ సచివాసలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

- నీట్-2026 పరీక్ష పత్రం లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు

ఉరవకొండ, మే 14 ప్రభాతవార్త



ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు

వైద్యవిద్యలో ప్రవేశంకోసం నిర్వహించే నీట్-2026 పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై బాధ్యతవహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికు రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు డిమాండ్ చేశారు. గురువారం ఆయనస్థానిక విలేఖరులతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా లక్షలాది విద్యార్థులు వైద్య విద్యలో ప్రవేశం కోసం ఎంతో శ్రమిస్తున్న సమయంలో ప్రశ్నాపత్రం లీకై పరీక్ష రద్దు కావడం దురదృష్టకమన్నారు. ప్రతిఏడాది పరీక్షలనిర్వహణలో లోపాలు, అవకతవకలు, సాంకేతిక సమస్యలు బయట పడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలుతీసుకోవడంలో పూర్తిగావిఫలమైందన్నారు. జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత కల్గిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నాయని అయినప్పటికీ కేంద్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని వాపోయారు. నీట్ వంటి కీలక పరీక్షల్లో పేపర్ లీకేజీలు జరగడంవల్ల గ్రామీణ,పేద,మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందన్నారు. కోచింగ్‌మాఫియా, మధ్యవర్తులు, అవినీతి కారణంగా ప్రతిభకు అన్యాయం జరుగుతోందన్నారు. విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే కొందరు డబ్బుతో ప్రశ్నాపత్రాలు దక్కించుకోవడం విద్యా వ్యవస్థ పతనానికి నిదర్శనమన్నారు. కేంద్రం ప్రశ్నాపత్రం లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపించి దీని వెనుక ఉన్న అసలు నిందితులను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు జరగకుండా పరీక్షల నిర్వహణలో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలన్నారు. నీట్ పరీక్షలను నిర్వహిస్తున్న ఎన్‌టీఏను రద్దు చేయాలని ఈ సందర్భంగా చందు డిమాండ్ చేశారు.

## ఘనంగా ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు



ర్యాలీగా వెళుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

వజ్రకరూరు, మే 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగాషిరిడి సాయిబాబా , శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు బైక్ ర్యాలీ చేశారు. ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అక్కడినుండి పిఎసిఎస్ గోదాముకు చేరుకుని కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థినీలు పల్లవి,మిన్హాజ్ లను శాలువా కప్పి సన్మానించి నగదును బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా గురువు మహేష్ ఆధ్వర్యంలో యోగాలో శిక్షణ






యోగాలో శిక్షణ ఇస్తున్న దృశ్యం, యోగా గురువును మహేష్ ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, మే 14, ప్రభాతవార్త

గురువారం అనంతపూర్ నగరంలోని కళ్యాణదుర్గంరోడ్డులో గల రెసోనియా ట్రాన్స్ మిషన్ కంపెనీ, అనంతపురం-2 బ్రాంచ్ సభ్యులకు ఛైర్ యోగా కార్యక్రమాన్ని పతంజలి యోగగురువు ఎం.బి.మహేష్‌బాబు ప్రారంభించారు. ఒత్తిడికి గురికాకుండా మరియు ప్రాణాయామాలు చేసి వాళ్ళకి యోగాసనాలు సింపుల్ ఎక్స ర్సైజ్, ఆక్యుప్రెజర్ యోగా నేర్పడం జరిగినది. కంపెనీ ప్రాజెక్ట్ హెడ్ గిరిప్రసాద్, అడ్మిన్ శివకుమార్ మరియు స్టాఫ్ సభ్యులు యోగా గురువు మహేష్‌బాబును పుష్పగుచ్ఛముతో సత్కరించారు.

బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రిలో ఆర్ డి. టి వ్యవస్థాపకుడు దివంగత విన్సెంట్ పేర్రర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి నారా లోకేష్ ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు , ఇతర ముఖ్యులతో సమాలోచనలు చేస్తున్న మంత్రి నారా లోకేష్ దృశ్యాలు



















